నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మహిళలకు రక్షణ కల్పించాలి

కాశీబుగ్గ, ఆగస్టు 24: దేశంలో రోజు రోజుకూ మహిళలకు రక్షణ లే కుండా పోతున్నదని, వెంటనే కేం ద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన లైంగిక దా డి, హత్యను నిరసిస్తూ శనివారం పార్టీ జి ల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎనుమాముల మార్కెట్ నుంచి బాలాజీనగర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో సిలువేరు సుస్మిత, రావిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీ ణ్, చిట్టి, కంది రవి, ఎస్కే పాషా, పోల బోయిన శ్రీనివాస్, జనగాం నాగరాజు, పట్టెం మొగిలి, ఎలకంటి రాజలింగం, కా నుగంటి రాజు, వినయ్, జన్ను అఖిల్, అ క్షయ్, ప్రేమలత, ప్రవంతి, బత్తుల ఉమ, మనీలా, అనిత, జ్యోతి, సంపత్, మాల తి, ఆగయ్య, గౌస్‌పాషా, కనకలక్ష్మి, దేవేం దర్, శంకరాచారి, సదయ్య పాల్గొన్నారు.

'స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి'

పనులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, ఆగస్టు 24: మోడల్ స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. అమీనాబాద్ మోడల్ స్కూల్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పరిసరాలను చూసి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB. No. 45 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Rangu Sampath & Others ...Opponents
NOTICE
To,
Opponent No.2. Vemula Ravi Kumar, S/o.Satyanarayana, H.No. 1-1-1644, Venkatadri Nagar, Khajipet, Dist: Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

ఉద్యోగం నుంచి తొలగించొద్దని యువకుడి హల్‌చల్

ఖిలావరంగల్, ఆగస్టు 24: ఉద్యోగం నుంచి తొలగించొద్దని ఓ యువకుడు కలెక్టరేట్‌లో శనివారం హల్‌చల్ చేశాడు. భవనం పైకి ఎక్కే ప్రయత్నం చేయడంతో సిబ్బంది అడ్డుకున్నాడు. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గాడిపల్లి సుధీర్‌రాజు మైలారం రిజర్వాయర్ వద్ద వాచ్‌మెన్‌గా 15 ఏళ్లుగా పని చేస్తున్నాడు. కొంతమంది వీఆర్వోలను రిజర్వాయర్‌కు కేటాయించారని, అప్పటి నుంచి తమను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించాడు. కలెక్టర్ స్పందించి తనకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME

★ I, **MOHAMMED MUJAHID ALI** (New Name) previously called **MOHAMMED MUJAHED ALI** (Old Name) H.No. 4-8-52, Kumarpally, Hanamkonda, Hanumakonda Dist-506001. T.S, and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★ I, **ABDUL GAFOOR** (Old Name) S/o **MUNNU MIYA** R/o H.No. 9-3-54, Charbowli, Warangal, Warangal Dist.-506002, T.S, Have Changed my name as **MUNNU MIYA ABDUL GAFOOR** (New Name) and solemnly declare.
NTW-000

PLOTS FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-000

★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సరైన సమాధానం చెప్పేటోళ్లే లేరు..

రాయపర్తి: మైలారం శివారులోని చక్రూతండాలో నాకు ఆరు ఎకరాల భూమి ఉంది. అందులో కొంత నా పేరున, మరి కొంత మా అమ్మ చిలకమ్మ పేరున పట్టా అయింది. 6 ఎకరాలకు రాయపర్తిలోని ఏపీజీవీబీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్రాప్ లోన్లు తీసుకున్నాం. మూడు విడుతల్లో వచ్చిన పంట రుణమాఫీ జాబితాల్లో మా పేర్లు లేవు. ఏఈవోలను అడిగితే మీ అప్పు రూ. 2 లక్షలు దాటింది. పై అమౌంట్ బ్యాంకుల్లో కట్టమంటున్నారు. మరి ఏ బ్యాంకులో కట్టాలి.. ఎన్ని రోజులకు మా లోన్ మాఫీ అవుతుందని అడిగితే సమాధానం చెప్పడం లేదు.

- బదావత్ సామ్యానాయక్, చక్రూతండా, రైతు

రుణమాఫీ వస్తుందని ఆశ పడ్డా..

నర్సంపేట: నాకు చెన్నారావుపేటలో ఎకరం పట్టా భూమి ఉంది. మండలకేంద్రంలోని పీఏసీఎస్‌లో రూ. 30 వేలు పంట రుణం తీసుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం రుణం మాఫీ చేస్తుందని ఆశపడ్డా. తీరా జాబితా చూస్తే మాఫీ కాలేదు. తన పేరు జాబితాలో ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నిస్తే జవాబు దాట వేస్తున్నారు. తనకు బదులు మరొకరికి మాఫీ చేసిన అధికారులు చేతులు దులుపేసుకున్నారు. రూ. రెండు లక్షల వరకు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించినా నాకు రూ. 30 వేలే మాఫీ కాలేదు. పై అధికారులు స్పందించాలి.

- కాసుల భిక్షమాచారి, చెన్నారావుపేట, రైతు

రుణమాఫీ కొందరికే..

- బ్యాంకర్లు, ఏవో, ఏఈవోల చుట్టూ ప్రదక్షిణలు
- పనులన్నీ వదులుకొని ఫైళ్లతో తిరుగుతున్న అన్నదాతలు
- ఎప్పుడు మాఫీ చేస్తారోనని ఎదురుచూపు

రాయపర్తి, ఆగస్టు 24 : పంట రుణమాఫీ అర్హులందరికీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా కొంతమందికే అయినట్లు తెలుస్తున్నది. రైతులు బ్యాంకు పాస్‌పుస్తకాలు చేతబట్టుకొని పనులన్నీ మానుకొని బ్యాంకర్లు, ఏవోలు, ఏఈవోల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. రాయపర్తి మండలం మైలారంలో 1219 మంది రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు కలిగి ఉన్నారు. అయితే, ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్షలోపు పంట రుణమాఫీలో కేవలం 174 మందికి, రూ. 1.50 లక్షలలోపు రుణమాఫీలో కేవలం 84 మంది, రూ. 2 లక్షలలోపు రుణ మాఫీ జాబితాలో సుమారు 48 మంది పేర్లే ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ సిబ్బంది తెలియజేశారు. గ్రామంలో ఉన్న 1219 మందిలో కేవలం 306 మంది రైతులకు మాత్రమే రుణం మాఫీ కాగా, మిగిలిన 913 మంది రైతులు తమకు ఎప్పుడు మాఫీ చేస్తారోనని ఎదురుచూస్తున్నారు. ఎందుకు రుణం మాఫీ కావడం లేదో తెలియక ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా రైతులందరీ పంట రుణాలను మాఫీ చేశామని చెప్పుకోవడం గమనార్హం.

రుణమాఫీ పచ్చి మోసం..

నల్లబెల్లి: రుణమాఫీ పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ పచ్చిగా మోసం చేసింది. నాకు మా ఊరిలో 2.50 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. నేను నల్లబెల్లిలోని కాకతీయ గ్రామీణ వికాస బ్యాంకులో రూ. 1.80 లక్షలు పంట రణం తీసుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం నా రుణం మాఫీ చేస్తదని ఎంతో ఆశతో బ్యాంకుకు పోయిన. మేనేజర్ సార్ రుణమాఫీ కాలేదన్నడు. పాణం ఆగినంత పనైంది. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఒకలెక్క చెప్పిండు. ఇప్పుడేమో మాట తప్పిండు. మోసం చేత్తే ఊరుకుంటామా.. కర్రు కాల్చి వాత పెడ్తాం.

- మామిండ్ల పెద్ద బిలయ్య, లెంకాలపల్లి, రైతు

కేసీఆర్ కడుపు సల్లగుండా..

రాయపర్తి: గ్రామంలో నా భార్య మమత, అమ్మానాన్నలు ఉదయమ్మ-రంగారెడ్డితోపాటు నా పేరున 20 ఎకరాలు ఉంది. రాయపర్తిలోని ఎస్‌బీఐలో రూ.6లక్షల క్రాప్ లోన్లు తీసుకున్నాం. అప్పటి సీఎం కేసీఆర్ సార్ కడుపు సల్లగుండా మాకు రూ. లక్ష క్రాప్ లోన్ మాఫీ చేసిండు. కానీ, ఇప్పుడు నయా పైసా మాఫీ కాలేదు. ఎవరూ సరిగా స్పందించడం లేదు.

- చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మైలారం, రైతు

అన్నీ దొంగ మాటలు చెబుతోంది..

రాయపర్తి: పంట రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నీ దొంగ మాటలు చెబుతున్నది. ప్రభుత్వం చేసే ప్రకటనలకు, అధికారులు చెప్పే సమాధానాలకు అస్సలు పొంతనే కలుస్తలేదు. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినంతగా గ్రామాల్లో రైతులకు పనులు కావడం లేదు. నేను, నా భార్య విజయ రాయపర్తిలోని ఎస్‌బీఐలో క్రాప్ లోన్లు తీసుకున్నాం. కనీసం మా ఇద్దరిలో ఒక్కరికి కూడా రుణమాఫీ జరగలేదు. గీ ప్రభుత్వం కొసెల్లుడు కష్టమే.

- గుగులోత్ భోజ్యానాయక్, చక్రూతండా, రైతు

ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఆగస్టు 24: ప్రత్యేక ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కంచాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం దివ్యాంగులు, వృద్ధుల గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 17 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో డీఆర్డీవో 8, సివిల్ సప్లయ్ 4, వరంగల్ ఆర్డీవో 1, ఎంప్లాయిమెంట్ శాఖకు 3, విద్యాశాఖకు ఒక దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాప్యం చేయకుండా ఆర్జీలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీబ్ల్యూసీ హైమావతి, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

ఓటర్ చైతన్య కార్యక్రమాల నివేదిక ఆవిష్కరణ

గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన జిల్లాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా మహాత్మాగాంధీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమాల నివేదికను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లావ్యాప్తంగా ఓటరు చైతన్య కార్యక్రమాల విజయవంతంలో వివిధ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవసరమని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ట్రస్టు వరంగల్, హనుమకొండ జిల్లాల కన్వీనర్ పరికిపండ్ల వేణు, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఎల్‌డీఎం రాజు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు పరశురాములు పాల్గొన్నారు.

'డీపీఆర్వోపై చర్యలు తీసుకోవాలి'

ప్రజా సంఘాల బాధ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఖిలావరంగల్, ఆగస్టు 24: స్వాతంత్ర్య వేడుకల్లో మహిళా అధికారిని దూషించిన డీపీఆర్వో అయుబ్ అలీపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ, ప్రజా సంఘాలు కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ సత్య శారదను కలిసి విజ్ఞప్తి చేశారు. వేడుకల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సందేశ ప్రతుల విషయంలో డీపీఆర్వో అయుబ్ అలీ ఏపీఆర్వో ప్రేమలతను అందరూ చూస్తుండగానే అవమానించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, బండి అశోక్, టీఎంఎం జిల్లా ఉపాధ్యక్షుడు పీ శ్రీనివాస్, పొనగంటి లక్ష్మీనారాయణ, డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు కుమారస్వామి, పప్పు రమేశ్, కన్నా వెంకట్, జట్టి విక్రమ్ పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

కరీమాబాద్, ఆగస్టు 24: పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ సౌజన్యంతో నిర్వహించిన చేపలకు వ్యాధి నిర్ధారణ, ఆరోగ్య నిర్వహణపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా మత్స్య అధికారి అవినాష్ మాట్లాడుతూ ఈ శిక్షణను రైతులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

విధులకు హాజరైన జూనియర్ డాక్టర్లు

రోగులను పరీక్షిస్తున్న జూనియర్ డాక్టర్లు

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 24: కోల్‌కతా ఆర్‌జీకార్ హాస్పిటల్‌లో పీజీ వైద్య విద్యార్థిని హత్య ఘటనపై చేపట్టిన సమ్మెను శుక్రవారం రాత్రి విరమించిన జూనియర్ డాక్టర్లు శనివారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య సేవలు అందించారు. పది రోజులుగా సమ్మె కారణంగా నిలిచిపోయిన జూనియర్ డాక్టర్ల సేవలు తిరిగి ప్రారంభం కావడంతో రోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి ఓపీ, ఎలెక్టివ్, అత్యవసర విభాగాల్లో సేవలు యథావిధిగా పూర్తిస్థాయిలో కొనసాగించారు. వైద్య విద్యార్థులకు మౌలిక వసతులు, భద్రతా వ్యవహారాలను త్వరలోనే సమకూర్చుతామని ఎంజీఎం హాస్పిటల్ వైద్యాధికారులు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలి

చెన్నారావుపేట: వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చెన్నారావుపేట/గీసుగొండ, ఆగస్టు 24: విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని ఎంఎన్‌వో సరళ అన్నారు. వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో పలు అంశాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అక్షిత, సాత్విక ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈ నెల 28న జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తారని, అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో గైడ్ టీచర్లు బాలాజీరావు, సుందర్, సీఆర్పీ సంపత్, స్వామి, బాలు పాల్గొన్నారు. అలాగే, వరంగల్ 16వ డివిజన్ ధర్మారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం పిల్లలతో ఉట్టి కొట్టించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యంరావు, ప్రణయ్, శ్రీకాంత్, రాజేందర్, ప్రత్యూష, సాయి పాల్గొన్నారు.

నెక్కొండ: నెక్కొండలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం జాన్‌నాయక్ ఆధ్వర్యంలో చిన్నారులు గోపికలు, కృష్ణుడి వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

'శత సంవత్సర' వేడుకలను జయప్రదం చేయాలి

వర్ధన్నపేట, ఆగస్టు 24: నైజాం నిరంకుశ పాలనలో ఆకృత్యాలను ఎండగట్టి తెలంగాణ ప్రజలను చైతన్య పరిచేందుకు ఒద్దిరాజు సోదరులు ప్రారంభించిన తొలి తెనుగు దినపత్రిక 'శత సంవత్సరాల' వేడుకలను జయప్రదం చేయాలని ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఒద్దిరాజు సుభాష్ కోరారు. శనివారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయం, నైజాం ప్రభుత్వంలోని ఆ కృత్యాలను ప్రజలకు వివరించి చైతన్యపరుస్తూ ఉద్యమ ప్రస్థానాన్ని ఒద్దిరాజు సీతారామచంద్రరావు, ఒద్దిరాజు రాఘవరంగారాలు ఇనుగుర్తిలో తొలిసారిగా తెలుగు పత్రికను ప్రారంభించారన్నారు. వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఇనుగుర్తిలోని రైతు వేదికలో ఈ నెల 27న వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాత్రికేయులు, రచయితలు, విద్యావంతులు, సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం పిలుపునిచ్చారు.

పూర్వ ప్రాథమిక పాఠశాలను వినియోగించుకోవాలి

ఈసీసీఈ డే నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నర్సంపేట, ఆగస్టు 24: పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలను పిల్లలు వినియోగించుకోవాలని సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పేరెంట్స్‌తో శనివారం ఎర్లీ చైల్డ్ కేర్‌అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 30 నుంచి 36 నెలల పిల్లలు నర్సరీలో, 36 నెలల నుంచి 48 నెలల వరకు ఎల్‌కేజీలో, 48 నెలల నుంచి 60 నెలల వరకు యూకేజీ విద్యనందిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుడు మోతె ఇంద్రసేనారెడ్డి పిల్లలకు జంతువులు, బిల్డింగ్ బ్లాక్స్, కిచెన్‌సెట్, కలర్‌రింగ్స్, బొమ్మలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం శోభ, అంగన్‌వాడీ టీచర్లు నల్లా భారతి, ఎండీ గౌసియా, ఆయా సునీత పాల్గొన్నారు.

చిల్లర దొంగ అరెస్ట్

నిందితుడి నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రమోహన్

ఖానాపురం, ఆగస్టు 24 : చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌చార్జి సీఐ చంద్రమోహన్, ఎస్సై రఘుపతి తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 21న మండలకేంద్రానికి చెందిన కొత్తపల్లి లత ఇంట్లో చోరీ జరిగింది. చెన్నారావుపేటకు చెందిన సాదు రాజు హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో వంటమనిషిగా పని చేస్తూ చిల్లర దొంగతనాలు చేస్తున్నాడు. అతడు శుక్రవారం మండలకేంద్రంలో దొంగతం చేసేందుకు వచ్చాడు. హనుమాన్ జంక్షన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో తాను చోరీలు చేస్తున్నానని, లత ఇంట్లో దొంగతనం చేసింది తానేనని ఒప్పుకున్నాడు. అతడి నుంచి 10 గ్రాముల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండిని స్వాధీనం చేసుకోగా, రూ. 10 వేల నగదును నిందితుడు ఖర్చు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై గతంలో తొమ్మిది కేసులు ఉన్నాయని, నర్సంపేట, నెక్కొండ, చెన్నారావుపేట, నల్లబెల్లి ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.

కార్పొరేటర్ అనిల్‌పై 'కొండా'కు ఫిర్యాదు

కాశీబుగ్గ, ఆగస్టు 24: అండర్‌బ్రిడ్జి సమీపం 100 సర్వే నంబర్‌లోని కొండా పటేల్ కాలనీవాసులు 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, చిలకల రాజుపై మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో మురళీధర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కరెంటు మీటర్ల విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దౌడు నాగరాజ్, సభ్యులు రామగిరి శ్రీవిద్య, కొండపర్తి శ్రీలత, పొడిశెట్టి సరళాదేవి, ఓరుగంటి రేణుక, నాజియా, రబ్బాని, ఓడపల్లి రాణి, దామెరకొండ విజయలక్ష్మి, ఓడపల్లి రవి, ఒంటిద్దుల శ్రీకాంత్, మల్యాల నాగరాజు, షేక్ సలీం, శ్యామల మార్క్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దోపిడీ దొంగ అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

గిర్మాజీపేట, ఆగస్టు 24: దోపిడీ దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. సాకరాసికుంటకు చెందిన పులిశేరు చంద్రశేఖర్ మద్యం, గంజాయికి బానిసై జులాయిగా తిరుగుతున్నాడు. ఈ నెల 21న రాత్రి 9 గంటలకు శివనగర్‌కు వెళ్లాలని పాతబస్టాండ్ వద్ద ఆటో ఎక్కాడు. అనంతరం తన చేతికి ఉన్న కడియంతో ఆటోడ్రైవర్ ముఖంపై పిడిగుద్దులు గుద్ది సెల్‌ఫోన్ లాక్కొని ఆటోను సాకరాశికుంటలోని తన ఇంటికి తీసుకెళ్లాడు. అనుమానం రాకుండా ఒక గల్లీలో ఆటోను దాచిపెట్టి అందులో ఉన్న రూ. 800 తీసుకుని అవసరాలకు వాడుకున్నాడు. శనివారం సెల్‌ఫోన్‌ను విక్రయించేందుకు ఆటోలో వస్తుండగా పోస్టాఫీస్ సెంటర్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి సెల్‌ఫోన్, ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

వేంకటేశ్వరస్వామికి లక్ష పుష్పార్చన

నర్సంపేట, ఆగస్టు 24: నర్సంపేటలోని వేంకటేశ్వరస్వామికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు రామానుజాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, దుబ్బ రమేశ్, సుధాకర్, రేణుక, కల్పన, సుఖన్య, సంధ్య, శిరీష, లక్ష్మి, శైలజా, ప్రవంతి, సరిత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

గీసుగొండ, ఆగస్టు 24: ఏడాది క్రితం నందనాయక్‌తండాలో విద్యుదాఘాతంతో బదావత్ ఈశ్వర్ కాలిని వైద్యులు తొలగించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ. 3.60 లక్షల చెక్కును శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హనుమకొండలోని తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా అధికారులను సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నర్సంపేట రూరల్, ఆగస్టు 24: గుంటూరుపల్లిలో